# మనం మెదక్
సంగారెడ్డి సిద్దిపేట



గురువారం | 9 | నవంబర్ | 2023 | పేజీలు : 8


## గతుకుల గజ్వేల్ నుండి బతుకుల గజ్వేల్‌గా మార్చిన కేసీఆర్

సీఎం కేసీఆర్ ఏకె 47 లాంటోడు

నేడు కేసీఆర్ నామినేషన్ నేపథ్యంలో హరీష్‌రావు పరిశీలన

3 లో




# బిఆర్ఎస్ అంటేనే అభివృద్ధి

3 లో

- రూరల్ మండలంలో పలు సంఘాలు ఏకగ్రీవం
- గంపగుత్తగా హరీష్‌రావుకే ఓట్లంటూ తీర్మానం






# ప్రభుత్వ వైఫల్యాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి

- ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వండి
- కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పూజల హరికృష్ణ

సిద్దిపేట, నవంబర్ 08, మనం న్యూస్ ప్రతినిధిః బిఆర్ఎస్ అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని, వైఫల్యాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. బుధవారం ముస్తాబాద్ చౌరస్తా నుండి ఆర్‌డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి రెండవ సెట్ నామినేషన్ వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ఆయన అభ్యర్థించారు. కాంగ్రెస్ శ్రేణులంతా గ్రామగ్రామాన ప్రచారం చేస్తారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంతో నిరుద్యోగులు, ప్రజలు విసిగిపోయారని, మార్పు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారని, ఈర్యాలీని చూస్తే విజయం మిగతా 2లో..

# ఆరు నూరైనా... అధికారం మనదే

- మూడోసారి సీఎం కేసీఆరే
- కారు స్పీడుకు అడ్డేవరు
- ప్రజలు మరోసారి నన్ను ఆశీర్వదించాలి
- ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు
- భారీ ర్యాలీతో నామినేషన్ వేసిన వొడితల
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్




హుస్నాబాద్,నవంబర్ 8,(మనం న్యూస్): కేసీఆర్ చెప్పారంటే అది జరిగి తీరుతుంది..నేను చెప్పింది శిలాక్షరం. రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. తండ్రి, తల్లి మిగతా 2లో..

# ప్రజలు మార్పు కోరుకొంటున్నరు

- వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ప్రాజెక్టులకు మేము అడ్డుపడ్డమా
- అంబేద్కర్ సాక్షిగా చర్చకు సిద్ధం
- ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాదే
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్

2 లో





## ప్రభుత్వ వైఫల్యాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి



మొదటి పేజీ తరువాయి..

ఖాయమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ప్రజల్లోకి వెళ్లి ప్రత్యేక రాష్ట్రం సాధించిన తర్వాత ఈ మూడు రంగాలలో వైఫల్యం చెందిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల కోట్ల ప్రజాధనం వృధా అయిందని, దీన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే టిఎస్‌పిఎస్‌సి బోర్డు పేపర్లను రద్దు చేస్తే ప్రక్షాళన చేయాల్సిందిపోయి ప్రేక్షక పాత్ర వహించిందన్నారు. సిద్దిపేట అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని పైపై మెరుగులు తప్ప గ్రామాలలో అభివృద్ధి ఎక్కడా లేదన్నారు. సిద్దిపేట ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ఎమ్మెల్యేగా భావించి ప్రచారంలో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంప మహేందర్, అత్తు ఇమామ్, మీసం నాగరాజు యాదవ్, బొమ్మల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నూరైనా..అధికారం మనదే

మొదటి పేజీ తరువాయి..

ఆశీస్సులు తీసుకొని పట్టణ కేంద్రంలోని హుస్నాబాద్ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేసారు. ఆనంతరం మున్సిపాలిటీ నుండి గాంధీ చౌరస్తా, మల్లెచెట్టు చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఐవోసి కార్యాలయానికి చేరుకొని మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్‌లతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింట్ అధికారి బెన్‌షాలోమ్‌కు అందజేసారు. ఆనంతరం వొడితల సతీశ్ కుమార్ మాట్లాడుతూ తొమ్మిదేండ్లలో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసామని ఆయన తెలిపారు. అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం, అంతర్గత రోడ్లు, మురుగునీటి కాలువలు, ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు, మిషన్ కాకతీయతో చెరువుల మరమ్మతులు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, మోడల్ స్కూల్స్, పల్లె దవఖానాలు, హుస్నాబాద్ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి చేయడమే కాకుండా రెండు జాతీయ అవార్డులు కూడా తీసుకొచ్చామని ఆయన స్పష్టం చేసారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాయని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన వాటికంటే చెప్పని వాటిని పది రేట్లు అమలు చేశామన్నారు. ప్రతి ఐదేళ్ళకోసారి ఎన్నికలు వస్తాయి టూరిస్టులు వచ్చి పోటీ చేస్తారు వారిలో ఎవరో ఒకరు గెలుస్తారు కాని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ ఎన్నికల్లో పార్టీలు కాదు ప్రజలు గెలవాలన్నారు. కండ్ల ముందు అభివృద్ధి కనబడుతుంది నాడు హుస్నాబాద్ ఎట్ల ఉండే ఇప్పుడు హుస్నాబాద్ ఎట్ల ఉన్నదో ప్రజలు ఆలోచించాలన్నారు. అభివృద్ధిని చూసి మరోసారి నాకు అవకాశమివ్వాలని ఆయన కోరారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల మధ్య ఎల్లప్పుడూ నేను ఉంటానని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి



చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ మరోసారి అవకాశమిచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసున్నాను అన్నారు. హుస్నాబాద్ ప్రజలందరూ అభివృద్ధిని చూసి మరోకసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. గౌరవెల్లి ప్రాజెక్టును ఎన్నికల తర్వాత ప్రారంభించుకుందామని ఆయన తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి ఆయా గ్రామాల నుండి తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఫ్యాక్స్ చైర్మన్‌లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.





## ప్రజలు మార్పు కోరుకొంటున్నరు

హుస్నాబాద్,నవంబర్ 8,(మనం న్యూస్): యావతు తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, హుస్నాబాద్‌లో దానికంటే రెండింతల మార్పు ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని ఎందుకంటే పది సంవత్సరాలు చేసిన ఇక్కడి శాసనసభ్యుడు అసమర్ధుడని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. మండలంలోని పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సతీమణి మంజులతో ప్రత్యేక పూజలు చేసి ఆయన తల్లి ఆశీర్వాదం తీసుకొని పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం తొలి సెట్‌ను మాజీ ఎమ్మెల్యేలు చాడ వెంకటరెడ్డి, అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి బెన్‌షాలోమ్‌కు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ నామినేషన్ పత్రాలు అందజేసారు. ఆనంతరం పట్టణ కేంద్రంలోని అనభేరి విగ్రహం నుండి ర్యాలీ నిర్వహించి రెండవ సెట్‌ను సైతం దాఖలు చేసారు. అంబేద్కర్ చౌరస్తాలో పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ పది సంవత్సరాలు హుస్నాబాద్ శాసనసభ్యుడిగా నియోజకవర్గానికి ఏమి చేసారో చెప్పాలని అంబేద్కర్ సాక్షిగా సవాలు చేస్తున్నాని అన్నారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను ఇంత వరకు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటన్నారు. సీఎం కేసీఆర్ కుర్చీ వేసుకుని కడతా అన్నడు..ఇప్పుడేమో కాంగ్రెసోళ్లు అడ్డం పడుతున్నారంటూ సాకులు చెబుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రాజెక్టులకు మేము అడ్డు పడితే పేదల ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలు పరిష్కరించబడలేదన్నారు. గత ఎమ్మెల్యేలు దేశిని చిన్నమల్లయ్య, చాడ వెంకటరెడ్డి, బొమ్మ వెంకన్న, ప్రవీణ్‌రెడ్డి హయంలోనే హుస్నాబాద్ అభివృద్ధి జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని వదిలిపెట్టి కుటుంబ సంక్షేమానికి మాత్రమే పరిమితమైందని ఆయన మండిపడ్డారు. అందుకే యావత్ తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మార్చాలి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని ముందుకు సాగుతున్నారని ఆయన తెలిపారు. నామినేషన్ ప్రక్రియకు వచ్చిన ప్రతి ఒక్కరూ మీ మీ గ్రామాలకు వెళ్లిన తర్వాత గ్రామాల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు ప్రతి బూత్‌లో అధిక మెజార్టీ తీసుకువచ్చిన కార్యకర్తలను సన్మానం చేసుకునే విధంగా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యల పైనే పోరాడుతుందన్నారు. ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాదే అన్నారు. ప్రజల సంక్షేమాన్ని వదిలిపెట్టి




కుటుంబ సంక్షేమాన్ని మాత్రమే చూసుకుంటుందని ఆయన మండిపడ్డారు. యావతు తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మార్చాలి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు అనుకుంటున్నారని ఆయన తెలిపారు. హుస్నాబాద్ అంటే ఎక్కడ ఉంటది అనే అడిగి పరిస్థితి వచ్చిందని శాసనసభలో ఏనాడు కూడా హుస్నాబాద్ పేరు వినపడలేదన్నారు. గతంలో నన్ను పార్లమెంట్‌కు పంపితే కరీంనగర్ పార్లమెంట్ అంటే ఎంత గౌరవం తీసుకువచ్చానో శాసనభ్యుడిని అయ్యాక హుస్నాబాద్ అంటే కూడా అంతే గౌరవం తీసుకువస్తానని చెప్పారు. ఎక్కడికైనా వెళ్లి మీరు హుస్నాబాద్ అంటే ఓహో మీ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ కదా అని గౌరవంగా ఉండేటట్టు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎక్కడికెళ్లిన హుస్నాబాద్ విద్య, రైతులు, పరిశ్రమలు, టూరిజం, వ్యవసాయం అన్ని రకాలుగా అవగాహన కలిగిన నాయకుడిగా రైతు బిడ్డగా విద్యార్థి బిడ్డగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానంటూ ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, డిసిసి కార్యదర్శి చిత్తారి రవీందర్, ఆయా మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు బంక చందు, మంద ధర్మయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్‌లు వల్లపు రాజు, పున్న లావణ్య, భూక్య సరోజన, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.





# గతుకుల గజ్వేల్ నుండి బతుకుల గజ్వేల్‌గా మార్చిన కేసీఆర్



సిద్ధిపేట/గజ్వేల్, నవంబర్ 08, మనం న్యూస్ ప్రతినిధిః గతంలో గజ్వేల్ గతుకులమయంగా ఉండేదని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తుండడంతో బతుకుల గజ్వేల్‌గా మారిందని మంత్రి హరీష్‌రావు అన్నారు. బుధవారం గజ్వేల్‌లోని ఐపిఎస్ మైదానం వద్ద హెలీప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ సీఎం గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు వ్యవసాయ క్షేత్రం నుండి హెలీకాప్టర్‌లో గజ్వేల్ చేరుకుంటార న్నారు. అనంతరం గజ్వేల్ నుండి హెలీకాప్టర్‌లో కామారెడ్డిలో కూడా నామినేషన్ వేసి అక్కడ నిర్వహించే భారీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఎన్నికల ప్రచార ముగింపు సభ ఈనెల 28వ తేదీన గజ్వేల్‌లో నిర్వహించాలని పార్టీ నిర్ణయించినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో కూడా ముగింపు సభను గజ్వేల్‌లో నిర్వహిస్తే అద్భుతమైన విజయం సాధించామని, ఇప్పుడు కూడా గజ్వేల్‌లోనే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గజ్వేల్ ప్రజలు కోలుకోనంత అభివృద్ధిని చేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు గజ్వేల్, ఇప్పటి గజ్వేల్‌కు చాలా తేడా ఉందన్నారు. దేశ, విదేశీ ప్రతినిధులు గజ్వేల్‌లో జరిగిన అభివృద్ధిని మెచ్చుకుంటున్నారన్నారు. కోకాకోలా, ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌లురావడం వల్ల ఎంతో మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రాబోతున్నాయన్నారు. ఎంత మంది డికెలు, పికెలు వచ్చినా ఏకె 7లాంటి కేసీఆర్‌ను ఏమీ చేయలేరన్నారు. తన జీవితాన్ని సైతం లెక్క చేయకుండా తెలంగాణను తెచ్చారని, అది ఎవరితోటీ సాధ్యం కాదన్నారు. ఎంతమంది ఎన్ని కుతంత్రాలు చేసినా, ఈసారి బంపర్ మెజార్టీతో కేసీఆర్ గెలుస్తారన్నారు. పక్క జిల్లాల నుండి, నియోజకవర్గాల నుండి కిరాయి మనుషులను తెచ్చుకొని షో చేయాల్సిన అవసరం మాకు లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులే 25 వేల మంది దాకా ఉంటారన్నారు. మంచినీళ్ల కోసం ఎక్కడెక్కడికో తిరిగే వారని, నేడు మహిళలకు కష్టం కాకుండా ఇంటి ముదే నల్లా నీళ్లు వస్తున్నాయన్నారు. పండిన ప్రతి గింజలో కేసీఆర్ కనిపిస్తున్నాడన్నారు. కాళేశ్వరం జలాలతో పంటలన్నీ సస్యశ్యామలం అయ్యాయన్నారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన శక్తులన్నీ తెలంగాణపై దాడి చేసేందుకు కుట్ర పన్నుతున్నాయన్నారు. తెలంగాణ ద్రోహులంతా రాష్ట్రంలో ఏకమవుతున్నారన్నారు. షర్మిల కాంగ్రెస్ పార్టీ, పవన్ కళ్యాణ్ బీజేపి పార్టీకి మద్ధతు తెలుపుతున్నారన్నారు. ప్రజలందరికీ ఎలాంటి కష్టం లేకుండా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజలు కూడా ప్రభుత్వాన్ని మార్చి కష్టాలను తెచ్చుకునే స్థితిలో లేరన్నారు. కర్ణాటక ప్రభుత్వం 5 గంటల కరెంటు అందిస్తుందని కర్ణాటక సీఎం చెప్పాడని, రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు చాలని చెప్పి ఇప్పుడు మాట మార్చాడన్నారు. ఐదు గంటల కరెంటు కావాలన్నవారు కాంగ్రెస్‌కు, 24 గంటల కరెంటు కావాలనుకునే వారు బిఆర్ఎస్‌కు ఓటు వేస్తారన్నారు. గజ్వేల్ అభివృద్ధిని చూసి ప్రతి ఒక్క నియోజకవర్గం మా దగ్గర కూడా సీఎం కేసీఆర్ పోటీ చేయాలనుకుంటున్నార న్నారు. ఇదంతా గజ్వేల్ ప్రజల అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మడుపు భూంరెడ్డి, చిట్టి దేవేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాజమౌళి గుప్త తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

## కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

## ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్



గజ్వేల్, నవంబర్ 08, మనం న్యూస్ః మేనిఫెస్టోలో చెప్పినవే కాకుండా చెప్పనివి కూడా ప్రజల కోసం ఆలోచిస్తూ వాటిని అమలు చేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం బంగ్ల వెంకటాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బెండె మధు ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీ మరోసారి రావాలన్నారు. కాంగ్రెస్, బీజేపి పార్టీలకు ఓటేస్తే మళ్లీ చీకట్లే అని, గజ్వేల్ అభివృద్ధిలో వెనుకబడడం ఖాయమన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత ప్రజలదే అని, ఈసారి ఎన్నికల్లో గజ్వేల్ నుండి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన ప్రజల జీవన విధానం మెరుగైందని, రాష్ట్ర ఆర్థిక సంపత్తి పెరిగిందన్నారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసరి అమరావతి, జెడ్పీటిసి మల్లేశం, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, వైస్ ఎంపిపి కృష్ణ గౌడ్, సమన్వయ సమితి సభ్యులు మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, పందారి రవిందర్ రావు, దయాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, చిన్న మల్లయ్య, రఘుపతిరెడ్డి, సర్పంచ్ బాపిరెడ్డి, నాయకులు రమేష్ గౌడ్, బురన్, సాజిద్, బాలమణి, సత్తిరెడ్డి, రవిందర్ గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అంటేనే అభివృద్ధి



సిద్దిపేట రూరల్, నవంబర్ 08, మనం న్యూస్ః బిఆర్ఎస్ ప్రభుత్వంతో రాష్ట్రం ప్రగతిపథాన ముందుకు పోతుందని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని సుడా చైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం సీతారాంపల్లి, మాచాపూర్ గ్రామాలలో కుల సంఘాలు మంత్రి హరీష్‌రావుకు మద్ధతుతెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేసి సుడా చైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, జెడ్పీటిసి కోటగిరి శ్రీహరిగౌడ్, పిఎసిఎస్ చైర్మన్ నల్ల నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్ర యాదయ్యలకు తీర్మాన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి మాట్లాడుతూ హరీష్‌రావు ఎన్నికలప్పుడు వచ్చే నాయకుడు కాదని, 24 గంటగలు తమ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి అన్నారు. కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో, బీజేపి పాలిత ప్రాంతాల్లో ఏ ఒక్క సీఎం, పిఎం చేయని పథకాలను సీఎం కేసీఆర్ చేశారన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటిని కట్టించడమే కాకుండా రూ.10 లక్షల ఆర్థిక సాయం చేసిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పెట్టిన పథకాలు ఇతర రాష్ట్రాలలో ప్రవేశపెట్టారన్నారు. గత ఎన్నికల్లో లక్షా 18 వేల మెజార్టీని హరీష్‌రావుకు ఇచ్చామని, ఈ సారి లక్షా 50 వేల భారీ మెజార్టీని






అందివ్వాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడికీ రాని నిధులు సిద్దిపేటకు వస్తున్నాయంటే అది మనమిచ్చిన మెజార్టీయే అన్నారు. ఏ ఆపద వచ్చినా, ఎంత కష్టమొచ్చినా సాటి మనిషిగా మన వెంట ఉండి కష్టాన్ని తీర్చే నాయకుడు హరీష్‌రావు అన్నారు. గత ఎన్నికల మాదిరిగానే ఈసారి కూడా ఓట్లన్నీ ఒకేవైపు బిఆర్ఎస్ పార్టీకే రావాలన్నారు. ఒకప్పుడు హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాలకు వెళ్లి పర్యాటక ప్రాంతాలను చూసేవారిమని, నేడు మన సిద్దిపేటకే వచ్చి చూసిపోతున్నారన్నారు. ఇదంతా హరీష్‌రావు చేసిన అభివృద్ధి అన్నారు. రానున్న రోజుల్లో సిద్దిపేట మరింత అభివృద్ధి చెందాలన్నా రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలన్నా అది హరీష్‌రావుతో సాధ్యమన్నారు. ఏనాడూ గ్రామాలలోకి రాని నాయకులు ఈ ఎన్నికలప్పుడు వస్తారని, వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మిట్టపల్లి ఎల్లవ్వ, పంజా భాగ్యలక్ష్మి, టీఆర్ఎస్ నాయకులు బాలకృష్ణారావు, బాలయ్య, హరీష్‌రెడ్డి, యాదగిరి, వెంకట్‌రెడ్డి, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఈవియంలపై శిక్షణ

### -మైండ్ ఎర్రర్ ఫ్రీగా ఉండాలి

### -జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట రూరల్, నవంబర్ 08, మనం న్యూస్ః పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు శిక్షణ ఎంతో ముఖ్యమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. బుధవారం తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లచే నాలుగు నియోజకవర్గాల సెక్టార్ అధికారులకు ఈవియం





మిషన్లపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా ముదుకు సాగాలన్నారు. ఈవియం మిషన్ల అనుసంధానం, మాక్‌పోల్ ప్రక్రియ క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. ప్రతి అధికారి మైండ్ ఎర్రర్ ఫ్రీగా ఉండాలన్నారు. ట్రైనర్స్ అందుబాటులో ఉన్నందున సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనింగ్ ప్రధాన అధికారి అయోధ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ అబ్జర్వర్‌ను కలిసిన కలెక్టర్, సిపి



సిద్దిపేట, నవంబర్ 08, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సిద్దిపేట జిల్లాకు పోలీస్ అబ్జర్వర్‌గా సోనామ్ టెన్‌సింగ్ బూటియాను మినర్వా హోటల్ వద్ద జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పోలీస్ కమీషనర్ శ్వేతలు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చేపట్టిన కార్యక్రమాల వివరాలను వివరించారు.

## ఎన్నికల ప్రచారంలో బాలలను ఉపయోగించవద్దు



గజ్వేల్, నవంబర్ 08, మనం న్యూస్ః శాసనసభ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు తమ ప్రచారంలో బాలలను ఉపయోగించు కోవద్దని బాలల హక్కుల కార్యకర్త దేశబోయిని నర్సింలు విజ్ఞప్తి చేశారు. పిల్లలతో ఎన్నికల ప్రచారాల్లో ర్యాలీల్లో తింపడం, ఇతర పనులు, ఎన్నికల ప్రచార సాధనాలుగా ఉపయోగించడం ద్వారా బాలలు దురలవాట్లకు లోనయి చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, కావున పార్టీల వారు బాలలను ఎన్నికల ప్రచారంలో వాడుకొని వారి హక్కులను కాలరాయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బీజేపిలోకి భారీగా చేరికలు

### త్వరలో రానున్నది బీజేపి ప్రభుత్వమే



జగదేవ్‌పూర్, నవంబర్ 08, మనం న్యూస్ః గజ్వేల్‌తోపాటు రాష్ట్రంలో త్వరలో జరిగే ఎన్నికల్లో బీజేపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేవైయం అధ్యక్షులు గుర్రం శ్రీధర్ అన్నారు. బుధవారం మండల బీజేవైయం అధ్యక్షులు శ్రీధర్ ఆధ్వర్యంలో గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రెడ్డిగారి రామ్‌రెడ్డి, రైతు కమిటీ కో ఆర్డినేటర్ రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ గ్రామాధ్యక్షులు మల్లయ్య ముదిరాజ్, అధ్యక్షులు బొగ్గుల శ్రీను, రైతు కమిటీ మెంబర్ బొగ్గుల సత్తయ్య, బొగ్గుల స్వామి, మహేష్, విజయ్‌కాంత్, ఆంజనేయులు, కనకయ్య, రాములు, నర్సింలు, రాజయ్య, కృష్ణ ప్రశాంత్, అనిల్, ఎల్లయ్య, స్వామి, తిరుపతి, శ్రవణ్ గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపి అధ్యక్షులు కోదండం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కుడిక్యా రాములు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్‌రెడ్డికి నీలం మధుముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు

### పటాన్‌చెరులో గెలిచి బహుమానంగా ఇస్తానని హామీ

సిద్దిపేట, నవంబర్ 08, మనం న్యూస్ ప్రతినిధిః టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ బుధవారం రోజున రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ తమ ఆత్మగౌరవ పోరాటానికి అండగా నిలబడి ముదిరాజ్ సామాజిక వర్గానికి నాలుగు టికెట్లు కేటాయించిన కాంగ్రెస్ పార్టీకి యావత్ రాష్ట్ర సబ్బండ వర్గాల ప్రజలు రుణపడి ఉంటారన్నారు. తనను ఆదరించి అక్కున చేర్చుకొని పటాన్‌చెరు ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అదేవిధంగా ఈసారి ఎన్నికల్లో పటాన్‌చెరు సీటును గెలిచి రేవంత్‌రెడ్డికి బహుమానంగా ఇస్తానని హామీ ఇచ్చారు.

## ఎన్నికల విధులను అప్రమత్తంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జె పాటిల్



సిద్దిపేట అర్బన్, నవంబర్ 08, మనం న్యూస్ః శాసనసభ ఎన్నికల పోలింగ్ విధులను అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ అధికారులతో సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఓలకు, ఏఆర్‌ఓలకు ఎన్నికల సంఘం సూచించిన ప్రత్యేక విధులను సమన్వయంతో నిర్వహించాలన్నారు. ఈనెల 18న నిర్వహించే ఈవియంల రెండవ విడత ర్యాండమైజేషన్‌ను పర్యవేక్షించాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి అవసరమైన వాహనాలను రవాణా శాఖ నుండి సమకూర్చడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ వారీగా ప్రత్యేక రంగులతో కూడిన బ్యానర్లను వాహనాలకు ఏర్పాటు చేయాలని సూచించారు. 21, 22, 23వ తేదీల్లో ఎన్నికల పోలింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటింగ్‌లో పాల్గొనేలా పోలింగ్‌శాఖ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ ఎలక్షన్ అధికారి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, దుబ్బాక, సిద్దిపేట, హుస్నాబాద్ ఆర్‌ఓలు గరిమా అగ్రవాల్, రమేష్‌బాబు, బెన్‌షాలెమ్, డిఆర్‌ఓ నాగరాజమ్మ, జిల్లా రవాణాశాఖాధికారి జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో బిఆర్‌ఎస్ నాయకులు

మెదక్/రేగోడు, నవంబర్ 08, మనం న్యూస్ః మండల కేంద్రమైన రేగోడులోని ఆయా వార్డుల్లో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు బుధవారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ బిఆర్‌ఎస్ తరుపున రెండవసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉండడంతో మరోసారి క్రాంతి కిరణ్‌కు ఓటేసి గెలిపించాలని బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌తోనే ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింలు, గ్రామ అధ్యక్షులు రాయచటి సుభాష్, ఎంపిటిసి నర్సింలు, మాజీ సర్పంచ్ గోపాలకృష్ణ యాదవ్, నాయకులు కృష్ణమూర్తి యాదవ్, రాజు, కమల్, సాయిలు, శ్రీను, కుమ్మరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు మంత్రి హరీష్‌రావు నామినేషన్



సిద్దిపేట, నవంబర్ 08, మనం న్యూస్ ప్రతినిధిః అపజయమెరుగని నాయకుడిగా, ట్రబుల్ షూటర్‌గా తన రికార్డులను తనే తిరగరాసే నాయకుడు హరీష్‌రావు నేడు సిద్దిపేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నారు. అభివృద్ధికే ఐకాన్‌గా సిద్దిపేటను నిలిపిన హరీష్‌రావు ఎన్నికలు ఎప్పుడొచ్చినా మెజార్టీ సంఖ్యను పెంచుకుంటూ ఈసారి డేడ్‌లాఖ్ పక్కాతో ముందుకు సాగనున్నారు. ప్రజల ఆశీర్వాదం అలుపెరుగని నాయకునిగా సెకన్ల ముల్లే

## -అంతకంతకూ పెరుగుతున్న మెజార్టీ
## -తన రికార్డు తానే తిరగరాస్తున్న హరీష్‌రావు

సిగ్గుపడేలా పనిచేసే నాయకుడిగా పేరొందిన హరీష్‌రావు నేడు నామినేషన్ వేయనున్నారు. 2004లో సిద్దిపేట శాసనసభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో పోటీ చేసి 24,827 ఓట్ల మెజార్టీ, 2008లో జరిగిన ఉప ఎన్నికలో 58,935 ఓట్ల మెజార్టీ, 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 64, 014 ఓట్ల మెజార్టీతో గెలిచాడు. డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ నిర్ణయాన్ని యుపిఏ ప్రభుత్వం వెనక్కి తీసుకున్నందుకు నిరసనగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో 95,858 ఓట్లతో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొంది, 2009లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సాధించిన ఓట్ల రికార్డును తిరగరాసారు. 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిద్దిపేట నియోజకవర్గం నుండి 93, 328 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి నీటి పారుదల, మార్కెటింగ్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గం నుండి 1, 18, 699 ఓట్లతో రికార్డు మెజార్టీ విజయం సాధించి ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2021 నవంబర్ 9వ తేదీన ఆరోగ్య శాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. నేడు రాష్ట్రంలో జరిగే శాసనసభ ఎన్నికలకు సిద్దిపేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా నేడు ఉదయం 11 గంటల తర్వాత నామినేషన్ వేయనున్నారు.



## కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

### దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయం తథ్యం
### బిఆర్ఎస్‌వి మండల నాయకుడు కలీబుద్దీన్

దౌల్తాబాద్, నవంబర్ 08, మనం న్యూస్ః ఈనెల 19వ తేదీన రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్ దుబ్బాక నియోజకవర్గంలో దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మండల బిఆర్ఎస్‌వి నాయకులు కలీలొద్దీన్ అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయం తథ్యమన్నారు. మాయమాటలు చెప్పి రెండున్నర సంవత్సరాల నుండి గెలిచిన రఘునందన్‌రావు ఏ ఒక్క విద్యార్థికి కూడా నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో మాయమాటలు చెప్పి యువతను మభ్యపెట్టి గెలిచిన తర్వాత ఏ ఒక్కరిని పట్టించుకోకపోవడం, ఇప్పుడు అదే యువతతో మళ్లీ ఐదేళ్లు అవకాశం ఇవ్వాలని కోరితే ఆయనను నమ్మే స్థితిలో యువత లేదన్నారు. దుబ్బాకలో గెలిచేది కొత్త ప్రభాకర్‌రెడ్డి తప్ప మరెవరూ కాదన్నారు. ఈనెల 19న కేటీఆర్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు మద్ధతుగా భారీగా తరలి రావాలి

### మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్



జగదేవ్‌పూర్, నవంబర్ 08, మనం న్యూస్ః గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్ నేడు గజ్వేల్‌లో మూడవసారి బరిలో నిలిచేందుకు నామినేషన్ వేయడం ఎంతో ఆనందంగా ఉందని మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నేడు గజ్వేల్‌లో కేసీఆర్ నామినేషన్ వేయడం జరుగుతుందని, ఇందుకు గాను మండలంలోని అన్ని గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చడానికి రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.

## దళితులను విడదీస్తే రాజకీయ సమాధి కడతాం

### గజ్వేల్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి మద్దెల నర్సింలు




గజ్వేల్, నవంబర్ 08, మనం న్యూస్ః దేశంలోని దళితులను విడదీసే కుట్ర చేస్తున్న బీజేపి పార్టీకి దేశవ్యాప్తంగా పతనం తప్పదని గజ్వేల్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి మద్దెల నర్సింలు అన్నారు. బుధవారం రోజున గజ్వేల్ అసెంబ్లీ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తూ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం ఆయా రాష్ట్రాల్లోని దళితులపై చేస్తున్న దాడులను చూస్తూ కూడా తెలుగు రాష్ట్రాల్లోని దళిత సంఘాల నాయకులు బీజేపి నాయకుల కాళ్లు మొక్కడం యావత్ దళిత జాతినే అవమానపరిచే విధంగా ఉందన్నారు. తమ సొంత ప్రయోజనాల కోసం ఉద్యమ ముసుగులో అగ్రకుల పార్టీలకు వంతు పాడుతున్న దళిత ద్రోహులను చరిత్ర క్షమించదన్నారు. కావున ప్రధాని మోదీ వర్గీకరణ చేస్తామని ప్రకటన చేస్తే తెలుగు రాష్ట్రాలు, దళిత సంఘాలు ముక్తకంఠంతో ఖండించాలన్నారు.

## కోనాయిపల్లి వెంకటేశ్వరుని చెంత కొత్త ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ పత్రాలు

### ప్రత్యేక పూజలు చేసిన ఆయన సతీమణి కొత్త మంజులత



సిద్దిపేట, నవంబర్ 08, మనం న్యూస్ ప్రతినిధిః త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలువనున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని ఆకాంక్షిస్తూ ఆయన సతీమణి కొత్త మంజులత, వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు సెంటిమెంట్‌గా భావించే కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి పాదాల చెంత ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ పత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై ఇటీవల జరిగిన కత్తి దాడిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆయన సతీమణి మంజులత స్వయంగా నామినేషన్ పత్రాలకు పూజలు నిర్వహించడం జరిగిందని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ప్రచారంలోకి త్వరలోనే వస్తారన్నారు. సీఎం కేసీఆర్, హరీష్‌రావుల మాదిరిగానే ఈసారి కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు.



## కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకుందాం

### ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా ఇంటింటి ప్రచారం
### ఎంపిపి గంగాధర్ సంధ్య, జెడ్పిటిసి రణం జ్యోతి

దౌల్తాబాద్, నవంబర్ 08, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ ప్రజలు మాయమాటలకు మోసపోద్దని, ఈసారి భారీ మెజార్టీతో ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఎంపిపి గంగాధర్ సంధ్య, జెడ్పిటిసి రణం జ్యోతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని షేర్‌పల్లి బందారం, కోనాపూర్, నర్సంపేట, దీపాయంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ ప్రజలు బీజేపి మోసపూరిత మాటలను మరొక్కసారి నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ హయాంలో ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా సంక్షేమానికి బిఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు. మూడోసారి ముచ్చటగా రాష్ట్రంలో సీఎంగా కేసీఆర్‌ను నిలబెట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, బంగారు తెలంగాణ బిఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో ప్రజలు కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, జిల్లా కో ఆప్షన్ మెంబర్ రహీమొద్దీన్, వైస్ ఎంపిపి అల్లి శేఖర్‌రెడ్డి, సర్పంచ్లు స్వప్న జనార్ధన్‌రెడ్డి, భాగ్య ఎల్లం, లతా మధుసూదన్‌రెడ్డి, స్వప్న పూర్ణయ్య, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు బండారు దేవేందర్ వీరమ్మ మల్లేశం, బొట్క తిరుపతి , జోడు నవీన్‌కుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

### గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి



జగదేవ్‌పూర్, నవంబర్ 08, మనం న్యూస్ః త్వరలో జరిగే ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డి అన్నారు. బుధవారం జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తి స్థాయిలో కష్టపడి ప్రజల్లోకి కాంగ్రెస్ మేనిఫెస్టో అయిన ఆరు గ్యారంటీలను తీసుకువెళ్లాలన్నారు. బిఆర్ఎస్ పాలనతో విసుగుచెందిన ప్రజలు నేడు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షులు అంక్షరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రవిందర్‌రెడ్డి, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షులు శ్రవణ్‌కుమార్, ఎంపిటిసిలు మహేందర్‌రెడ్డి, మహేందర్ గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాము, శ్రీనివాస మల్లేశం, అజీజ్, దాసు, రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపికి చక్రధర్‌గౌడ్ గుడ్‌బై



సిద్దిపేట, నవంబర్ 08, మనం న్యూస్ ప్రతినిధిః బీజేపి నాయకులు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ అధినేత చక్రధర్ గడ్ బీజేపిని వీడుతున్నట్లు ప్రకటించారు. ఎంతో నమ్మకంతో ప్రజలకు మరింత సేవ చేయాలనే ఉద్దేశంతో బీజేపిలో చేరితే చివరకు బిఆర్‌ఎస్‌కంటే ఎక్కువ బీజేపినే బాధించిందన్నారు. సేవ కోసం ఎన్నో కోట్ల రూపాయలను ఖర్చు చేసి ముందుకు సాగుతుంటే తనపై దుష్ప్రచారం చేసి తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులు పెడితే ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా కుటుంబ పరంగానూ వేదనకు గురయ్యానన్నారు. సిద్దిపేటలో ప్రస్తుతం ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా అవకాశం ఇస్తారని ఆశపడ్డా.. సర్వేల్లోనూ 50 వేలకు పైగా ఓట్లు వస్తాయని నివేదికలూ ఉన్నాయి. అయినా వీటన్నింటినీ కాదని అసమర్థునికే టికెట్ కేటాయించడాన్ని చూస్తుంటే బిఆర్‌ఎస్‌కు బీజేపితో

**-సేవ చేసేందుకు వచ్చా**

**-బీజేపి అనుకున్నంత ఆదరించలే**

**-సమర్థులను కాదని ఇతరులకు టికెట్లా?**

**-సిద్దిపేట టికెట్టు అసమర్థునికే**

**-ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ అధినేత చక్రధర్‌గౌడ్**

లోపాయికారి ఒప్పందం ఉందన్న విషయం బాహాటంగా అర్థమవుతుందన్నారు. పలుచోట్ల పార్టీ కోసం పని చేస్తున్నా, పని చేసిన సమర్థులను కాదని ఇతరులకు టికెట్ ఇవ్వడంలో ఆంతర్యమేమిటో అర్థం కాలేదన్నారు. గెలుపు అవకాశాలు పుష్కలంగా ఉన్న రాకేష్‌రెడ్డిని కాదని మరొకరికి సిరిసిల్ల స్థానంలోనూ పద్మశాలి బిడ్డకు కాకుండా ఎక్కడి నుండో తీసుకువచ్చి రాణి రుద్రమకు టికెట్‌లు ఇవ్వడం బాధించిందన్నారు. ఇటీవల రఘునందన్‌రావుపై హత్యాయత్నం ఆరోపణలు చేసినా కూడా కనీసం అధినాయకత్వం స్పందించకపోవడం చూస్తుంటే రేపు సామాన్యులకు ఎలా అండగా ఉంటుందని నమ్మాలో అర్థం కావడం లేదన్నారు. బీజేపి, కాంగ్రెస్‌లు బిఆర్‌ఎస్ ఆడుతున్న నాటకంలో పావులే అన్న విషయం అర్థమైందన్నారు. సిద్దిపేటలో బీజేపి, కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు చూస్తుంటే ఏ విధంగా బిఆర్‌ఎస్ ఇతర పార్టీలను మేనేజ్ చేస్తుందో అర్థమవుతుందన్నారు. ప్రజలకు సేవ చేసేందుకే వచ్చానని, సేవా కార్యక్రమాలు ఎప్పటికీ వీడనని, భవిష్యత్ కార్యాచరణపై త్వరలో స్పందిస్తానన్నారు.

## యుగతులసి పార్టీ తరుపున
# కమలాకర్‌రెడ్డి నామినేషన్




సిద్దిపేట రూరల్, నవంబర్ 08, మనం న్యూస్ః ధర్మ రక్షణకు, గో సంరక్షణకు యుగ తులసి పార్టీ కట్టుబడి ఉందని సిద్దిపేట నియోజకవర్గ యుగ తులసి పార్టీ అభ్యర్థి బయ్యారం కమలాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం యుగ తులసి పార్టీ తరుపున చిన్నగుండవెల్లి గ్రామానికి చెందిన బయ్యారం కమలాకర్‌రెడ్డి నామినేషన్ వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గ అభ్యర్థిగా యుగ తులసి పార్టీ తరుపున పోటీ చేస్తున్నట్లు ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వాలని కోరారు.

# సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు




సిద్దిపేట, నవంబర్ 08, మనం న్యూస్ ప్రతినిధిః హిందూ సంస్కృతికి, సాంప్రదాయాలకు పండుగలే నిదర్శనమని ఇన్‌టోన్ నెట్‌వర్కింగ్ కంపెనీ సిఈఓ ఆరోగ్యరెడ్డి అన్నారు. బుధవారం ఐటి టవర్‌లోని ఇన్‌టోన్ నెట్‌వర్కింగ్ కంపెనీలో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు థామస్‌రెడ్డి, టీమ్ సభ్యులు సాయికృష్ణ, కిరణ్, అచ్యుట్, అనూషలు పాల్గొన్నారు.

# మల్లేశంపల్లిలో బిఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం



దౌల్తాబాద్, నవంబర్ 08, మనం న్యూస్ః తెలంగాణ ప్రజలు మాయమాటలు చెప్పే లీడర్లను నమ్మి ఓటేయరని సర్పంచ్ దార సత్యానారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మల్లేశంపల్లి గ్రామంలో గ్రామ బిఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు శివంది భాస్కర్ గౌడ్, గణేష్, ఎండి. షాహిద్, ఎండి. గౌస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించామన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల వివరణాత్మక పద్ధతి జనాలను ఆకట్టుకుంది. గ్రామంలోని యువకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రచారం నిర్వహించి దుబ్బాక ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహిళలు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. కల్లబొల్లి మాటలు పలికిన రఘునందన్‌రావు మాటలతో మోసపోయిన ప్రజలు నేడు మరోసారి ఆ తప్పు చేయకూడదని, బిఆర్‌ఎస్‌కే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కావున ప్రజలంతా కొత్త ప్రభాకర్‌రెడ్డికే తమ పూర్తి మద్దతు ప్రకటించాలన్నారు. మల్లేశంపల్లి గ్రామం ఐకమత్యంగా ఒకే జెండా ఒకే ఎజెండా అనే విధంగా ఈ ప్రచారం సాగడం విశేషం. ఈ కార్యక్రమంలో చింతకింది అశోక్, ముత్యాలు, స్వామి, నర్సింలు, కర్రె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి కుటుంబాన్ని
# పరామర్శించిన మంత్రి




చిన్నకోడూరు, నవంబర్ 08, మనం న్యూస్ః ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఇబ్రహీంనగర్ ఎంపిటిసి భర్త, పార్టీ సీనియర్ నాయకులు చంద్రం కుటుంబాన్ని మంత్రి హరీష్‌రావు పరామర్శించారు. చంద్రం చిత్రపటానికి నివాళులర్పించి ఎంపిటిసి జ్యోతిని పరామర్శించారు. అధైర్యపడొద్దు.. నేను అండగా ఉంటా అంటూ బాధిత కుటుంబానికి భరోసానిచ్చారు.

# దేడ్‌లాఖ్ పక్కా




చిన్నకోడూరు, నవంబర్ 08, మనం న్యూస్ః మేమంతా అభివృద్ధి నాయకుడు హరీష్‌రావు వెంటే ఉంటామని రామంచ మదిర గ్రామం దాసరి వాడ ఓటర్లు అన్నారు. రాబోయే ఎన్నికల్లో మా ఓట్లన్నీ గంపగుత్తగా హరీష్‌రావుకే వేస్తామంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని జెడ్పి ఛైర్మన్ రోజాశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 73 సంవత్సరాల స్వతంత్ర భారతంలో సంచార జాతులను ఏ ప్రభుత్వం గుర్తించలేదని, స్వరాష్ట్రం ఏర్పడినాక తమకు సముచిత స్థానం దక్కిందన్నారు. సబ్బండ వర్గ కులాలకు బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అల్లీపూర్ సొసైటీ ఛైర్మన్ సదానందం, సర్పంచ్ సంతోషి విక్రమాధిత్య, సీనియర్ నాయకులు కొండం రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది

సిద్దిపేట అర్బన్, నవంబర్ 08, మనం న్యూస్ః బిఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో విద్యార్థులను, నిరుద్యోగ యువతను తీవ్రంగా మోసం చేసిందని సిద్దిపేట నియోజకవర్గ విద్యార్థి, నిరుద్యోగ ప్రజా సంఘాల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి. శ్రీకాంత్ అన్నారు. బుధవారం సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించిన విలేకర్ల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి వేచి చూస్తున్న నిరుద్యోగులకు డిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించకుండా కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని దళితుల,బిసిల భూములను పల్లె ప్రకృతి వనాలు, రైల్వేలైన్, వివిధ ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు ప్రాజెక్టుల నిర్మాణానికి తీసుకొని వారందరినీ నిర్వాసితులను చేసిందన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి అని చెప్పి ఉన్న భూమిని కూడా గుంజుకుందన్నారు. సిద్దిపేటలో ప్రశ్నిస్తున్న వ్యక్తులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ హరీష్‌రావు నియంత పాలనకు తెర లేపారన్నారు. అభివృద్ధి అంటే కోమటి చెరు అని చెప్పడం విడ్డూరమని,



గ్రామాలలో ఉండే ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల్లో మార్పు వస్తేనే నిజమైన అభివృద్ధి అన్నారు. ఎంతో మంది నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు కారణమైన బిఆర్‌ఎస్ పార్టీని సిద్దిపేట అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత భూమేశ్వర్, డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, న్యాయవాదులు విజయ్, రాజ్‌కుమార్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహేష్, విద్యానాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ చుట్టాలొస్తున్నారు జాగ్రత్త



సిద్దిపేట, నవంబర్ 08, మనం న్యూస్ ప్రతినిధిః ఎన్నికలుంటేనే రాజకీయ చుట్టాలు వస్తారని, వారిని మీరు గమనిస్తూ మోసపోవద్దని హరీష్‌రావు అన్నారు. ఐదు సంవత్సరాల పాటు నేను చేసిన అభివృద్ధి మీ ముందు ఉంచానని, ఈ పరీక్షలో మార్కులు వేసే నిర్ణయం మీపైనే ఉందని ఆయన అన్నారు. సిద్దిపేటలోని మంత్రి నివాసంలో బీజేపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు గాడిపల్లి అరుణారెడ్డి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆమెకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధి కోసం అలుపెరుగకుండా కష్టపడ్డానని, మీరు బాగుంటేనే నేను బాగుంటానన్నారు. మరింత సేవ చేసే అవకాశాన్ని ఇవ్వాలని కోరారు. అరుణతోపాటు అసెంబ్లీ మహిళా మోర్చ కన్వీనర్ బండి సుగుణ, జిల్లా నాయకులు కనకమ్మ, ఇంద్ర, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

### నామినేషన్ ఖర్చులు ఇచ్చిన దత్తత గ్రామం

## -బిఆర్ఎస్‌లో చేరిన బీజేపి మహిళా మోర్చ నాయకురాలు అరుణ

## -నామినేషన్ ఖర్చులు ఇచ్చిన దత్తత గ్రామం ఇబ్రహీంపూర్

ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచిన ఇబ్రహీంపూర్ గ్రామం మరోసారి తనదైన శైలిలో గ్రామస్తులంతా ఒక్కటై మంత్రి హరీష్‌రావు నామినేషన్ ఖర్చులకు రూ.20 వేలు ఇచ్చారు. మేమంతా ఒక్కటే అని చెబుతూ మా హృదయం నిండా మీరే అంటూ హరీష్‌రావుకు నామినేషన్ ఖర్చులు ఇవ్వడంతో మరోసారి ఇబ్రహీంపూర్ గ్రామం ఆదర్శంగా నిలిచింది.





# లిక్కర్‌కు భరోసా ఇచ్చేది బిఆర్ఎస్

-ప్రజాభివృద్ధి, సంక్షేమానికి భరోసా బీజేపి

-అవినీతి ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి

-దుబ్బాక బీజేపి అసెంబ్లీ అభ్యర్థి రఘునందన్‌రావు







దుబ్బాక/చేగుంట, నవంబర్ 08, మనం న్యూస్ః రాష్ట్రంలో ప్రజలు అనారోగ్యం బారిన పడితే మందులు దొరకవు కానీ, ఏ రాత్రి వెళ్లినా చేయి చాపితే లిక్కర్ దొరికేందుకు భరోసాగా బిఆర్ఎస్ నిలుస్తుందని, కానీ ప్రజా సంక్షేమం, ప్రజాభివృద్ధికి భరోసాగా బీజేపి నిలుస్తుందని దుబ్బాక బీజేపి అసెంబ్లీ అభ్యర్థి రఘునందన్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజల సంక్షేమాన్ని బిఆర్ఎస్ నాయకులు ఏనాడో విస్మరించారన్నారు. బుధవారం రోజున చేగుంట మండలం చిట్టోజ్‌పల్లి, కర్ణంపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో సర్ప్లస్‌గా ఉన్న రాష్ట్రం నేడు కేసీఆర్ అసమర్థ పాలనతో అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, పైపెచ్చు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో క ల్వకుంట్ల కుటుంబం పూర్తిగా కమీషన్‌లు దండుకొని ప్రజాధనాన్ని దోచుకొని నిర్మాణాలు నాణ్యతారహితంగా చేపట్టి నేడు లక్షల కోట్లు ప్రజాధనం వృధా చేసిందని మండిపడ్డారు. కల్వకుంట్ల పాలనలో దగాపడ్డ తెలంగాణను కాపాడుకోవాలంటే అది బీజేపి పార్టీతోనే సాధ్యమన్నారు. నేడు దుబ్బాక నియోజకవర్గానికి ఓవైపు అల్లుడు, మరో వైపు కొడుకు వచ్చి ప్రచారాలు నిర్వహించనున్నారని, వారు గ్రామాల్లోకి వస్తే ఏం చేశారని ప్రజలు నిలదీయాలని సూచించారు. ఇచ్చిన హామీలు విస్మరించి ప్రజలను మోసం చేసి ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. ఎంపిగా ఏడేండ్లు ఉన్న వ్యక్తి ఏమీ చేయలేని వ్యక్తి నేడు ఎమ్మెల్యేగా వచ్చి దుబ్బాక ప్రజలకు ఏం చేస్తాడని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు చెప్పే మాయమాటలకు ప్రజలు మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లు అధికారమిస్తే ఏమీ చేయలే

### కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్



మెదక్/పాపన్నపేట, నవంబర్ 08, మనం న్యూస్ః బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పదేళ్లు అధికారమిస్తే మెదక్ నుండి పన్నెండు కార్యాలయాలు సిద్దిపేటకు తరలించుకుపోయారని మెదక్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు ఆరోపించారు. బుధవారం మెదక్ మండల పరిధిలోని రాజ్‌పల్లి, తిమ్మక్కపల్లి, దోసమడుగు తండా, బాలానగర్, మక్తభూపతిపూర్, తిమ్మానగర్, రాయిన్‌పల్లి, పాతూర్ తదితర గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ మండలంలో దేవేందర్‌రెడ్డి, లావణ్యరెడ్డి పెత్తనం ఏంటని ప్రశ్నించారు. వెంట తిరిగే వాళ్లకు దళితబంధు, బిసిబంధు ఇచ్చి మిగతా వారిని మోసం చేశారని ఆయన మండిపడ్డారు. బిఆర్ఎస్ అన్ని వర్గాలకు అన్యాయం చేసిందని ఇప్పటి వరకు రేషన్ కార్డులు, వితంతువులకు పింఛన్‌లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. రైతురుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి నిరంకుశ పాలన సాగిస్తున్న బిఆర్ఎస్‌కు ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్తారన్నారు. కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత శ్రీనివాస్ చౌదరి, మండల అధ్యక్షులు శంకర్, యూత్ అధ్యక్షులు రాజు, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్, సర్పంచ్ జానకి రాంరెడ్డి, ఎంపిటిసిలు శ్రీహరి, ప్రభాకర్, నాయకులు నాగరాజు, కృష్ణ, రాఘవరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాయకులను కాదు సేవకులను ఎన్నుకోండి

### స్వతంత్ర అభ్యర్థిగా పి. బాపురెడ్డి నామినేషన్

### అవకాశం ఇస్తే ప్రజాసేవ చేస్తా





సంగారెడ్డి, నవంబర్ 08, మనం న్యూస్ః సంగారెడ్డి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా ప్రముఖ సీనియర్ న్యాయవాది పోసాన్‌పల్లి బాపురెడ్డి బుధవారం తన అనుచరులతో కలిసి నామినేషన్ వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి ప్రజలు గతంలో పని చేసిన నాయకులు కాకుండా సేవాభావం గల వ్యక్తి కావాలని కోరుకుంటున్నారన్నారు. కావున ఈసారి తనకు అవకాశం ఇస్తే సంగారెడ్డిని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజలు ఎన్నుకుంటే ప్రజాసేవ చేస్తానని, తాను నిస్వార్థంగా ప్రజాసేవ చేయడానికి ప్రజల ముందుకు వస్తున్నానన్నారు. కావున సంగారెడ్డి ప్రజలు ఆలోచించి తమ ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఆయన వెంట శ్రీనివాస్, ఎండి. ఖాజా పాషా, ఎ. మహేష్, నరసింహారెడ్డి, ఫైసల్, మహ్మద్ ఖాజాం, నర్సింలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శరత్



సంగారెడ్డి, నవంబర్ 08, మనం న్యూస్ః ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటిస్తూ పూర్తి అవగాహనతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణలో భాగంగా చేయాల్సిన పనులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నామినేషన్‌ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సువిధ యాప్ ద్వారా ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ఇతర కార్యకలాపాల కోం ఇస్తున్న అనుమతులు నిర్ణీత సమయంలోగా ఇవ్వాలని, తిరస్కరించినట్లయితే కారణాలు తెలియజేయాలన్నారు. అక్రమ మద్యం, నగదు, వస్తువులు తదితరాల రవాణాపై నిఘా పెంచాలని, అధికారులు అప్రమతగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింట్‌కు సంబంధించి డిఎస్పీలు, ఆర్ఓలు ఫైనలైజ్ చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నోడల్ అధికారులు, డిఆర్ఓ నగేష్, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హరీషన్న వెంటే నియోజకవర్గ యువత

### -1 లక్ష 50 వేల మెజార్టీ అందిస్తాం



సిద్దిపేట రూరల్/అర్బన్, నవంబర్ 08, మనం న్యూస్ః సిద్దిపేట అభివృద్ధికై నిరంతరం శ్రమించే, ప్రజల కోసమే ఆరాటపడే హరీషన్న వెంటే నియోజకవర్గ యువత, విద్యార్థులు నిలుస్తారని బిఆర్ఎస్‌వి జాతీయ నాయకులు మేరుగు మహేష్ అన్నారు. బుధవారం రోజున జిల్లా కేంద్రంలోని లింగారెడ్డిపల్లి పరిధిలో నిర్వహించిన బిఆర్ఎస్‌వి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని విద్యార్థి, యువత కోసం కేసీఆర్ శిక్షణ కేంద్రం పేరుతో ప్రత్యేక ఉద్యోగ శిక్షణ ఇప్పించి తండ్రి పాత్ర పోషించారన్నారు. విద్యాసంస్థల ఏర్పాటుతో సిద్దిపేటను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చిన ఘనత హరీష్‌రావుదే అన్నారు. అలాంటి నాయకుడికి నియోజకవర్గ విద్యార్థి యువత వెన్నంటి ఉంటుందని తీర్మానం చేస్తూ తీర్మాన పత్రాన్ని సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డికి అందించారు. అనంతరం నూతన అధ్యక్షులు రెడ్డి యాదగిరి ముదిరాజ్కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పయ్యావుల శ్యామ్, సమన్వయకర్త నార్లపురం రామ్మోహన్, నాయకులు భుక్యా బిక్షపతి నాయక్, పెర్క మధు, మోకిల్ల శ్రీకాంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరిపల్లి మహిపాల్ గౌడ్, సమన్వయకర్త రెబల్ రమేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.